క్లుప్తంగా

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో 800మంది వృద్ధులకు ఆదివారం లయన్స్ క్లబ్, ఇన్ఫినిటీ ఎడ్యుకేషన్ మైగ్రేషన్ సర్వీసు హైదరాబాద్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా 200మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలఅధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, దాతలు తిమ్మాపురం మధుసూదన్‌రెడ్డి సరళ, తిమ్మాపురం సురేందర్‌రెడ్డి, దీప్తి, ఆడెపు రవి, సబిత, వెన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పూర్ణిమ, ఎడ్ల సురేందర్ రెడ్డి, రవీందర్, సోమప్ప, నితిన్, గంజి బాల మణి, ఉదయ్‌రాణి, శ్రవన్, ఉపేంద్రాచారి, గిరి, మధు, కిరణ్, నవీన్ పాల్గొన్నారు.

సమావేశం వాయిదా

రామన్నపేట : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం సోమవారం నిర్వహించ తలపెట్టిన సమావేశాన్ని అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్లు ఏడీఈ సీహెచ్ నరేష్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

'ఎమ్మెల్యేపై చర్య తీసుకోవాలి'

బీబీనగర్: పాలశీతలీకరణ భవన నిర్మాణాన్ని అడ్డం పెట్టుకుని మట్టి దందాకు పాల్పడడంతో పాటు భవనానికి రాత్రి రాత్రే శంకుస్థాపన శిలాఫలకాన్ని వేయించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం జియాపల్లి గ్రామంలోని మట్టి తవ్వకాల స్థలంలో అధికారిక కార్యక్రమం లేకుండా ఏర్పాటు చేసిన శిలఫలకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి, సంగీత చంద్రమౌళి, సాయి, వెంకటేష్, శేఖర్, శ్రీనివాస్, బాల్‌రాజు, వినయ్, వేణు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

చౌటుప్పల్ : యువత క్రీడల్లో రాణించాలని బీఆర్ఎస్ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సుర్కంటి నవీన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని యువకులు వివిధ రకాల క్రీడా సామగ్రిని అందజేశారు.

డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేత

వలిగొండ : మండలంలోని వెల్వర్తిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లకు దరఖాస్తు చేసుకున్న యువకులకు ఆదివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పసల అన్నఅమేరి శౌరి, కలకూరి రాములు, చెవ్వ వెంకటేశం, ఉప్పలయ్య, గుండు శేఖర్, శంకరయ్య, నరేష్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన పలువురు యువకులు ఇటీవల ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో డ్రైవింగ్ లైసెన్స్ కోసం అప్లై చేసున్నారు. కాగా వారికి వచ్చిన లెర్నింగ్ లైసెన్స్‌లను ఆదివారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి మంజులశ్రీశైలం, ఉడుత రామచంద్రయ్య, మచ్చ కరుణతిరుపతి, వెంకటేశం, పాండు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మునుగోడు నియోజకవర్గంలో జనసేన పోటీ చేస్తుంది

చౌటుప్పల్ : రానున్న ఎన్నికల్లో మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గోకుల రవీందర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పర్నె శివారెడ్డి, పులకరం చంద్రకాంత్, భద్రి, రాజునాయక్, దినేష్, మహేష్, నరేష్, మధు, రంజిత్‌రెడ్డి ఉన్నారు.

ఆశావర్కర్ల వంటావార్పు

భువనగిరిటౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు చేపట్టిన దీక్ష కొనసాగుతుంది. దీక్షలో భాగంగా ఆదివారం కలెక్టరేట్ ఎదుట ఆశావర్కర్లు వంటావార్పు కార్యాక్రమాన్ని నిర్వహించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వెంకటమ్మ, లలిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చెర్క జగన్నాథంకు నివాళి

వలిగొండ : మండలంలోని గోకారం మాజీ సర్పంచ్ చెర్క జగన్నాథం వర్ధంతిని ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కల్కూరి రాంచందర్, నర్సింహ, తిర్మల్ రెడ్డి, లక్ష్మయ్య, కృష్ణ, బొందయ్య, అజ్జు పాషా, ఉప్పలయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి రూరల్ : సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి యాదవ్ అన్నారు. మండలంలోని తుక్కాపురం లో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదిని, పలు సీసీ రోడ్లను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, సర్పంచ్ నోముల పద్మమహేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాసాల మల్లేశం, జనగాం పాండు, పుట్ట వీరేష్ యాదవ్, శేఖర్, మహేష్, మాజీ ఎంపీటీసీ నల్లమాస సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ

- బీటీగా మారనున్న మట్టి, కంకర రోడ్లు
- రామన్నపేట మండలానికి రూ.13.18కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



బీటీగా మారనున్న సిరిపురం-వెలిమినేడు గ్రామాల మధ్య మట్టి రోడ్డు

రామన్నపేట : ఏండ్ల తరబడి నిరాదరణకు గురైన గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టనున్నది. ఎన్నో ఏళ్లుగా మట్టి, కంకర రోడ్లుపైనే ప్రయాణం చేస్తున్న గ్రామాల ప్రజలు ఇక బీటీరోడ్లుపై ప్రయాణం చేసే తరుణం వచ్చేసింది. మండలంలోని పలు గ్రామాల మట్టి, కంకరరోడ్లను గుర్తించి వాటి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడంతో ఇటీవల నాలుగు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మండలంలోని వివిధ గ్రామాల మధ్య 23.90కి.మీ మేర గల ఫార్మేషన్ రోడ్లను బీటీగా మార్చేందుకు రూ. 13.18కోట్లను మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.

మంజూరైన రోడ్లు ఇలా..

జాతీయ రహదారి నుంచి ఇంద్రపాలనగరం వరకు వెలిమినేడు, సిరిపురం గ్రామాల మీదుగా 11కి.మీ బీటీరోడ్డు నిర్మాణానికి రూ .9కోట్లు, ఇస్కిళ్ల నుంచి ఉత్తటూరు వరకు 3కి.మీ బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్లు, చిట్యాల-భువనగిరి పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి లక్ష్మాపురం వరకు నిధానపల్లి మీదుగా 4కి.మీ రోడ్డు మరమ్మతులకు రూ .88లక్షలు, ఎన్నారం నుంచి వనిపాకల వరకు ఉత్తటూరు మీదుగా 5.9కి.మీ బీటీరోడ్డు నిర్మాణానికి రూ.1.30కోట్ల నిధులు మంజూరయ్యాయి.

తీరనున్న ఇబ్బందులు

సిరిపురం-వెల్మినేడు, ఇస్కిళ్ల-ఉత్తటూరు, ఎన్నారం-ఉత్తటూరు గ్రామాల మధ్య గల రోడ్లు కంకరతేలి అధ్వానంగా తయారయ్యాయి. ఆయా గ్రామాల మధ్య రాకపోకలు సాగించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రైతులు తమ పొలాల వద్దకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. బీటీరోడ్లు నిర్మించి ఇబ్బందులు తొలిగించాలని స్థానికులు డిమాండ్ చేస్తుండడంతో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు చేయించారు. బీటీరోడ్ల నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు తొలగిపోతాయి



సిరిపురం-వెలిమినేడు గ్రామాల మధ్య రోడ్డు అధ్వానంగా తయారైంది. కంకరతేలి, గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి సమయంలో పొలాల వద్దకు పోవడానికి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నాం. బీటీరోడ్డు కోసం గ్రామస్తులు చాలా రోజుల నుంచి ఎదురు చూస్తున్నాం. పనులు పూర్తయితే ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయి.

– ఏళ్ల మల్లారెడ్డి, సిరిపురం

నిధులు మంజూరు చేయడం హర్షణీయం



వెలిమినేడు నుంచి ఇంద్రపాలనగరం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడం హర్షణీయం. సిరిపురం-వెలిమినేడు గ్రామాల మధ్య బీటీరోడ్డు పూర్తయితే జాతీయ రహదారి దగ్గరవుతుంది. గ్రామానికి వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతుంది. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాం.

– పున్న లక్ష్మి, జెడ్పీటీసీ, రామన్నపేట

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



చౌటుప్పల్ : గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి చెందిన 432మందికి గృహలక్ష్మి పథకం ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్‌లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం , బీఆర్ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రూ.571 కోట్లతో అభివృద్ధి చేశా : ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం: ఉప ఎన్నిక తర్వాత నియోజకవర్గానికి రూ.571 కోట్లు మంజూరు చేయించి పలు అభివృద్ధి పనులు చేశామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పుట్టపాక గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన 498 మందికి గృహలక్ష్మి పథకం ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపీడీఓ రాములు, తహసీల్దార్ కృష్ణ, సర్పంచ్‌లు దోనూరి జైపాల్‌రెడ్డి, భాస్కర్, సుర్వి యాదయ్య, జక్కర్తి పాపయ్య, దోనూరి సుశీల, దేవిలాల్, పాండురంగానాయక్, ఎంపీటీసీ వసంత, శ్రావణి, వీరమళ్ల వెంకటేశం లక్ష్మయ్య, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషిచేయాలి



చెరుకు సుధాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న తెలంగాణ ఉద్యమ ఫోరం నాయకులు

రామన్నపేట : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేసిన ఉద్యమకారుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమ ఫోరం మైనార్టీ విభాగం రాష్ట్రఅధ్యక్షుడు ఎస్‌కే చాంద్ ఆదివారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో ఏర్పుల రామదాసు, బెడిద లింగస్వామి, మాండ్ర రామచంద్రం, ఆళ్ల బాలక్రిష్ణ, చెరుకు ఈశ్వర్, ఎండీ లతీఫ్, ఎండీ యాకుబ్, శ్రీను, పెండెం రవి, గుండ్లపల్లి బాలయ్య, ఎస్‌కే యాకుబ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



యాదగిరిగుట్ట : గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిపల్లి శివారులోని గార్డెన్స్‌లో యాదగిరిగుట్ట మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో 165మందికి, మండలంలోని అన్ని గ్రామాల్లో 345 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేశామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. కేవలం ఓట్ల కోసం పెట్టిన పథకాలను జనం నమ్మరని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, మండల, పట్టణ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్స్ కసావు శ్రీనివాస్‌గౌడ్, పాపట్ల నరహరి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

సొంత నిధులతో జిమ్ ఏర్పాటు

ఆలేరురూరల్ : ప్రభుత్వ విప్ గొంగిడి సునీత దంపతులు తమ సొంత నిధులతో ఆలేరు పట్టణంలో మైనార్టీల కోసం జిమ్ ఏర్పాటు చేశారు. జిమ్‌ను ఆదివారం డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ ముస్లిం మైనార్టీల కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం పార్మన్ ఆగ్రో మార్ట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పీఏసీఎస్ మొగులుగాని మల్లేషం, బీఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు పుట్ట మల్లేషం, శ్రీనివాస్, దాసి సంతోష్, మొరిగాడి వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు 100మంది ఆదివారం నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో బోనగిరి వెంకటేశం, ఎలిమినేటి నరేష్, వడ్లకొండ నరేష్, తెల్కలపల్లి సాయిలు, గర్దాసు శ్రీకాంత్, నల్ల కిరం, మంటి ప్రేమ్‌కుమార్, భువనగిరి సంపత్, శ్రీకాంత్, నిఖిల్, అనిల్, సాయి, మహేష్, రమేష్, నరేష్, ఉపేందర్, రమేష్, సతీష్, చింటు, చందు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, మందడి విద్యాసాగర్‌రెడ్డి, కాటెపల్లి యాదయ్య, మంటి లింగస్వామి, రవ్వ నర్సింహ, రాస వెంకటేశం, పగుడాల వెంకటేశం, గర్దాసు కర్ణాకర్, నల్ల భాస్కర్, మల్లం మల్లేశం, సాయి, సంపత్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేత బజార్ ఏర్పాటు చేయాలి

భువనగిరి : జిల్లా కేంద్రంలో నేత బజార్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ పద్మశాలీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మిర్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సత్యం, సిరికొండ శ్రీనివాస్, వంగరి బాలనర్సయ్య,రాజు, లక్ష్మీనారాయణ, పాండు, నరేందర్, రమేష్, కృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు ప్రారంభం

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో రూ. 10లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ పనులను ఆదివారం మాజీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఏఈ సందీప్‌రెడ్డి గ్యార కృష్ణ, గట్టు వెంకన్న, గోపాల్, ముత్యాలు, కిషోర్, అస్లాం, యాదయ్య, లింగస్వామి, బాలకృష్ణ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా పోరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గండ్ల రమేష్, తోట బాలరాజు, గుడారం శ్రీను, ప్రధాన కార్యదర్శిగా వెలగల అంజయ్య, గౌరవ అధ్యక్షుడిగా ఝలగల పాపయ్య, కార్యదర్శిగా ఝలగల శివ, ప్రచార కార్యదర్శిగా బొశెట్టి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, బాలరాజు, మహేందర్, మోహన్, సంతోష్, వెంకటేష్, యాదగిరి, శ్రీనివాస్, పంతం కృష్ణ, రాంబాబు, సంగు భూపతి, కుమారస్వామి, యాదగిరి పాల్గొన్నారు.

మహా ధర్నాను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దివ్యాంగులు

భువనగిరిరూరల్ : దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని రెడ్డి నాయక్ తండా గ్రామంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్ కొత్త లలిత, జిల్లా నాయకులు కున్సోత్ అనసూయ, ఇస్లావత్ లింగానాయక్, భూక్యా రావోజీ, భూక్య లింగయ్య, భూక్య మాలు, కుల్సోత్ శివలాల్, గుగులోత్ వీరలాల్, భూక్య మహేందర్, వీరమ్మ పాల్గొన్నారు.

వలిగొండ : హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న దివ్యాంగుల మహా ధర్నాను జయప్రదం చేయాలని వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని నాగారంలో మహా ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బర్ల పార్వతి, గొర్ల శ్రీను, అండాలు,పరదేశి, రాములమ్మ, శ్రీహరి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం




నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కిసాన్ మోర్చా పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నల్లగొండ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు పట్నం దిలీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి , మున్సిపల్ ఫ్లోలీడర్ మాయ దశరథ, నాయకులు పట్నం శ్రీను, పంచెద్దుల బలరాం , పాదరాజు ఉమాశంకర్‌రావు,కౌన్సిలర్లు రత్నాపురం బలరాం, జనగాం కవితానర్సింహచారి, ఉదయగిరి విజయ్, బోర్ర రాకేష్, లక్ష్మీనారాయణగౌడ్, సురేందర్, ఉడుత భాస్కర్, ఎంగిలి లక్ష్మణ్, మేడి కోటేష్, ఎట్టయ్య, రమేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధగాని హరిశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రంగారామా గౌడ్, మండల అధ్యక్షుడ్లు జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఎలబోయిన రవిశంకర్, పాండు, గూలారి నర్సింహ, తూంకుంట గణేష్, రంజిత్ గౌడ్, మేగావత్ రాజ్ కుమార్, బీమారి రాజు, బాబు వినోద్ నాయక్, నగేష్, వెంకటేష్, లక్ష్మణ్ నాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా జింకల కుమార్



నియామకపత్రాన్ని అందుకుంటున్న కుమార్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన జింకల కుమార్‌ను యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఆదివారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేశ్, అసెంబ్లీ కన్వీనర్ అవైస్ చిస్తీ నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాన కార్యదర్శిగా సాయి కుమార్ గౌడ్

బొమ్మలరామారం : మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన క్లెం సాయి కుమార్ గౌడ్‌ను యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ ఆదివారం నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, పోతం శెట్టి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు

తుర్కపల్లి: తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన కొమ్మిరిశెట్టి నర్సింహులును కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, పెద్దతండాకు చెందిన ధనావత్ భాస్కర్‌నాయక్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్‌నాయక్, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగిరిగౌడ్, ఎ.భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌బాబనాయక్, సర్పంచ్ బాబునాయక్, నిఖిల్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, పట్టునాయక్, రఘు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలంలోని మద్దాపురం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ గ్రామశాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూది నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కందాటి నిఖిల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నాయిని మాధవ రెడ్డి, సామ చంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, రాజదేకర్ రెడ్డి, కమలాకర్ రెడ్డిలను ఎన్నుకున్నారు.

ముదిరాజ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి

బొమ్మలరామారం : అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాగుల బల్‌రాం, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారయణ అన్నారు. ఆదివారం హైదరాబాద్ నిర్వహించ తలపెట్టిన ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు పలువురు ముదిరాజ్ కులస్తులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మేడబోయిన గణేష్, మత్స్య కార్మిక సంఘం సోసైటీ అధ్యక్షులు ప్యారారం రాములు, పుల్లూరి పాండు, అన్నెమైన వెంకటేష్, దండు కృష్ణమూర్తి,దండు తిరుమలయ్య, హరి కృష్ణ, దేవేందర్, అభిషేక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సికింద్రాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన ముదిరాజుల ఆత్మ గౌరవ సభకు ఆదివారం మండలానికి చెందిన పలువురు ముదిరాజ్ కులస్తులు తరలివెళ్లారు. ముదిరాజుల ఆత్మ గౌరవ సభకు తరలి వెళ్లిన వారిలో ముదిరాజు సంఘం నాయకులు ఎడ్డు వెంకటేశ్వర్లు, నారాయణ, కల్వల నర్సయ్య, కల్వల సత్తయ్య ఉన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

అడ్డగూడూరు : సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బుర్ర అనిల్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమంలో శ్రీనివాసరావు, కందుల ఐలమల్లు, మల్లయ్య, శ్రీను, స్వామి పాల్గొన్నారు.

మోటారు డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడిగా నర్సింహ

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామంలో మోటారు వాహన డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పాలేర్ల నరసింహ , గౌరవ అధ్యక్షుడిగా సత్తయ్య, ఉపాధ్యక్షులుగా సలీమ్ ,కొంపెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వంగాల శ్రీనివాస్, కోశాధికారులుగా వంగాల లింగస్వామి, మహేష్, సతీష్ ,వంగాల మహిపాల్‌ను ఎన్నుకున్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి



మాట్లాడుతున్న బండి జంగమ్మ

బొమ్మలరామారం : మహిళలకు రక్షణ కల్పించాలని జిల్లా మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ అన్నారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ భవనంలో ఆదివారం జరిగిన మండల మహిళా సమాఖ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఆర్థిక, సామాజిక రాజకీయ రంగంలో సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోమన సబిత, మండల మహిళా అధ్యక్ష, కార్యదర్శులు వడ్లకొండ భారతమ్మ, ఇండ్ల జ్యోతి, తుమ్మల జయమ్మ, గౌతమి, పద్మ, లక్ష్మి, అన్నెమైన కమల, జ్యోతి, సమక్కుబాయి పలువురు నాయకులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి సన్మానం

రాజాపేట : పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన మండలంలోని కుర్రారం, జాల గ్రామానికి చెందిన సంపత్, నరేష్‌లను ఆదివారం పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు, బూత్కూరు నర్సిరెడ్డి, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు రావి కొండల్‌రెడ్డి, రేకులపల్లి మల్లారెడ్డి, కత్తుల అంజిరెడ్డి, మొగిలి ఇస్తారి, ఆర్ రాంరెడ్డి, నారాయణరెడ్డి, రాజిరెడ్డి, మల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెళ్ల గ్రామంలో ఆదివారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



రాజాపేట : పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న బీర్ల అయిలయ్య

రాజాపేట : కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని రేణికుంట, కొత్తజాల, బూర్గుపల్లి, పారుపల్లి గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు పెంటయ్య గౌడ్, ఇంజ నరేష్, రంగ నరేష్, బత్తిని పాండు, ఎర్రోళ్ల బాబు, మోటె బాలమల్లేశం, రమాదేవి, పాండరి, స్వామి, బక్కులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు దుంపల కిషన్‌రెడ్డి, దయ్యాల శ్రీహరి, బుద్దిపడగ మల్లారెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు న్యాయం



కాంగ్రెస్‌లో చేరిన వారితో చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు యువకులు ఆదివారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో బ్లాక్, మండల, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ, మండల, పట్టణ యూత్ అధ్యక్షులు మాదగోని శేఖర్, వెలుగు రాంబాబు, ఎస్సీ సెల్ బ్లాక్ అధ్యక్షుడు ఊదరి నర్సింహ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామ సభలు

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం, కూరెళ్ల, కప్రాయపల్లి, పల్లెపహడ్‌లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్వహించిన పనులపై ఆదివారం గ్రామ సభలు నిర్వహించారు. గత ఏడాది నుంచి నిర్వహించిన పనులపై నివేదిక చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పీ ప్రదీప్‌కుమార్, ఏపీఓ రమేష్ పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం

వలిగొండ : మండలంలోని జంగారెడ్డి పల్లికి చెందిన శివరాత్రి కృష్ణ, బొంతు ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బీజేపీ రాష్ట్రనాయకుడు గూడూరు నారాయణ రెడ్డి ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. కృష్ణ కుటుంబానికి రూ.10 వేలు,ఎల్లయ్య కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మండలకేంద్రానికి చెందిన పలువురు యువకులు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో కూర వెంకటేశం, ఓర్సు మనోజ్, పర్వతం రాజు, వెంకటేష్, శివ శ్యామ్, సాయి, పర్వతం లింగస్వామి, శివ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన మైలారం శ్యామల భర్త బాల్ నర్సింహ ఇటీవల మృతి చెందాడు. శ్యామల చదువుకున్న మర్యాల జెడ్పీ హై స్కూల్ పూర్వ విద్యార్థులు ఆదివారం రూ.32,500ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీర గణేష్, చెన్న నాయక్, సంగి రాజు, రమేష్, మోకు వినయ్ కుమార్ రెడ్డి, గంగాదేవి రవి, నందు నాయక్, నాముండ్ల శ్రీనివాస్, అనురాధ, మమత తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల పరిధిలోని పెద్దపడిశాల గ్రామానికి చెందిన మహ్మద్ అన్వర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అన్వర్ చిన్ననాటి స్నేహితులు ఆదివారం రూ.30 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బ కోటేశ్వర్ , అల్లే సోంమల్లయ్య పాల్గొన్నారు.